విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 18, అక్టోబరు 2024

గుత్తిలో అన్న క్యాంటీన్ ప్రారంభం..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం ప్రాంగణంలో గల నూతన అన్న క్యాంటీన్ ను గురువారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి గుత్తి టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తహశీల్దార్ ఓబులేసు టీడీపీ నాయకులు ముందుగా వారికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు హాజరయ్యారు.ముందుగా అన్నక్యాంటీన్ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.

బీసీ కార్పొరేషన్ ఎదుట ధర్నాకు తరలిరండి

ఏపీ చేతివృత్తదారుల సమాఖ్య కార్యనిర్వహక అధ్యక్షులు సి.లింగమయ్య పిలుపు

విశాలాంధ్ర-అనంతపురం: ఈనెల 22న బీసీ కార్పొరేషన్ దగ్గర ఉదయం 11 గంటలకు చేపట్టనున్న ధర్నాకు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య పిలుపు నిచ్చారు. గురువారం నీలం రాజశేఖర్‌రెడ్డి కార్యాలయంలో ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సి.లింగమయ్య మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలన్నారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కార్పొరేషన్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకుండా చేతి వృత్తిదారులందరినీ నిరాశకు గురి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు అవుతున్న ఇంతవరకు కార్పొరేషన్లకు నిధులు ఇవ్వడం లేదు అణగారిన వర్గాలకు 50 ఏళ్లు పైబడిన వాళ్లకు పింఛన్ ఇస్తామని ఇంతవరకు రావడం లేదన్నారు. పింఛన్ వెంటనే అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్లు నిధులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కార్పొరేషన్లకు నిదులిచ్చి చేతివృత్తిదారులు అందరినీ ఆదుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు బంగారుభాష, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సి.నాగప్ప, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి సి ఆదినారాయణ,నగర గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పామిడి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.తేజోత్స్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పామిడి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజా ప్రతి నిధులు మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తప్ప హాజరుకావాలని పేర్కొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పుట్లూరు: చింతకుంటకు చెందిన సూర్య నారాయణఅనే సీపీఐకార్యకర్త ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిచేతికి దెబ్బ తగిలింది. అనంతపురం వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పుట్లూరు మండల సీపీఐ నాయకులు పరామర్శించడం జరిగినది. సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య, పెద్దన్న, రాజు,బాలు,రవి,నాగేంద్ర, బాలకొండన్న తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో చిరుత సంచారం

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల పరిధిలోని గంగవరం, దుద్దేకుంట గ్రామ పరిసరాల్లో రెండు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు రైతులుతెలిపారు. పొలాల్లోకి వెళుతుండగా చిరుత కాలి జాడలు కనిపించాయని అటవీశాఖ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. గొర్రెలు మేకలు అటువైపు వెళుతుంటే వాటి కాపర్లు భయాందోళనకు గురవుతున్నారు. రైతులు పొలాల్లోకి వెళుతుండగా చిరుత కనిపించినట్లు స్థానికులు తెలిపారు. అటవీశాఖ అధికారులు మా గ్రామ పరిసరాల్లో పర్యటించి సంరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక రేడియో స్టేషన్‌లో గురువారం ఉదయం 7:45 నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో భారీ వర్షాల కారణంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలతో సంభాషించారు.వారి సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, హార్టికల్చర్ ఏడి ఫిరోజ్ ఖాన్, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశకు దిశా నిర్దేశం పదో తరగతి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రతి ఒక్క విద్యార్థి దశకు దిశా నిర్దేశం చేసేది పదో తరగతి యేనని మండల విద్యాధికారి నరసింహారెడ్డి పేర్కొన్నారు.ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదో తరగతి చదవడానికి చక్కని అవకాశముందని సూచించారు. 31ఆగస్టు 2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు. కోర్సు రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు. ప్రవేశ రుసుము జనరల్ అభ్యాసకులకు (పురుషులు) రూ.1300లు, అన్ని కేటగిరీల మహిళలకు ఓసి,బీసి,ఎస్‌సి, ఎస్‌టి, పిహెచ్ అభ్యాసకులకు ఫీజు రాయితీ ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు, ప్రవేశ రుసుము రూ.900లు ఈ నెల 25 లోగా చెల్లించాలని కోరారు. రు.200 అదనపు రుసుముతో ఈనెల 29 వరకు వరకు చెల్లించవచ్చని తెలిపారు. రు.1000 రూపాయల అధనపు రుసుముతో ఈనెల 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఈ సదవకాశాన్ని అర్ధాంతరంగా చదువు మానేసిన వారు వయోజనులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు కె.నరసింహారెడ్డి, ఎం.రామాంజనేయులు తెలిపారు.

మూగజీవాలకు ఉచిత వైద్యం

విశాలాంధ్ర-బెలుగుప్ప: పశువులకు, గొర్రెలు, మేకలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా మందులు పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని నరసాపురంలో గురువారం ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి రమేష్, టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 4896 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు ఉచితంగా తాగించారు. నట్టల నివారణ చేసుకోవడం ద్వారా మూగజీవాలలో పెరుగుదల బాగుంటుందని, వ్యాధినిరోధక శక్తి పెరుగుదల, పాల ఉత్పత్తి పెరిగి పుట్టిన పిల్లలు బరువు పెరుగుతాయని ప్రతి రైతు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ని డాక్టర్ కోరారు. రైతులు, పశువైద్య సిబ్బంది గిరీష్, ఎర్రిస్వామి, చంద్ర,మారుతి, రవి కుమార్, విజయ్ కుమార్, సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.

19న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సు ఘనంగా నిర్వహించింది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్య క్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు.ఆషిక,సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చిందన్నారు. యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహంనింపిందన్నారు. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగిందన్నారు. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారన్నారు.తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకిహైలెట్గా నిలిచాయన్నారు. ఉత్తేజకరమైన, వినోద భరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తి కరంగా సాగిందన్నారు. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్టాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకావాలన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్ గా ఆంజనేయ వెంకటరాముడు

విశాలాంధ్ర-రాప్తాడు: భక్తుల ఆరాధ్యదైవం రాప్తాడు మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ పండమేటి వెంకటరమణస్వామి దేవాలయ చైర్మన్‌గా రాప్తాడు గ్రామానికి చెందిన చెడిపోతుల ఆంజనేయవెంకటరాముడు, వైస్ ఛైర్మన్‌గా కురుబ చిల్లర లక్ష్మయ్య, మరో 15 మంది సభ్యులు నియమితులయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న పండమేటిరాయుని ఆలయాన్ని త్వరగా పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఏటా స్వామి వారి ఉత్సవాలు జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులంతా సమష్టి నిర్ణయంతో దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. అనంతరం సభ్యులను శాలువాలు, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు రాప్తాడు టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరం మురళిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ సాకే తిరుపాలు, సాకే జయరాముడు, సిపిఐ చలపతి, జూటూరు రామకృష్ణ, నాగరాజు, పాముల్ల కోటి, వెంకటేశు, ఆంజనేయులు, దేవర శ్రీరామ్, గంగాధర్, రాముడు, ముదుగ నాగభూషణ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెస్సీకి జేఎన్టీయూలో స్పాట్ అడ్మిషన్స్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపిఆర్ఐ లో ఎమ్మెస్సీకోర్సుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ఆదేశాల మేరకు డైరెక్టర్ అడ్మిషన్ ఆచార్య ఆర్. కిరణ్మయి తెలిపారు. మిగిలిన కన్వీనర్ సీట్లలో నెల ఈనెల 21న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. అడ్మిషన్లకు ఏపీ పీజీ సెట్-2024 లో అర్హత సాధించడంతో పాటు, డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఇంతవరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోకుండా ఉండే విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజ్ రీఇయంబర్స్ మెంట్ కు అనర్హులన్నారు. అర్హత,ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, జిరాక్స్ కాపీలను తీసుకొని అడ్మిషన్స్ కార్యాలయంలో ప్రవేశాలను పొందవచ్చన్నారు.

జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణాలు చేపడతాం

మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో మంత్రి సవిత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణాలను చేపడతామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత తెలిపారు. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో మార్కెట్ యార్డ్ పక్కనున్న బల్లా కన్వెన్షన్ హాల్లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. వాల్మీకులు అన్ని రంగాలలో ముందుండాలని గాది లింగప్ప మరియు లింగరాజు, కాలవ శ్రీనివాసులను రాష్ట్రస్థాయి వరకు తీసుకువెళ్లి చట్టసభలలో అవకాశం కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో విజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేసి వారికి ఉన్నత పదవులిచ్చి వారిని సముచితంగా గౌరవించారన్నారు. గతంలో కాలవ శ్రీనివాసులు మరియు పరిటాల సునీతలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అందరితో చర్చించి అసెంబ్లీ నుండి ప్రతిపాదనలను ఢిల్లీ వరకు పంపారని కానీ గత ప్రభుత్వం దానిని ముందుకు తీసుకువెళ్ళకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. బీసీ విద్యార్థులు చదువుకునేందుకు ఎన్టీఆర్ విదేశీ విద్యను తిరిగి ప్రవేశ పెట్టామని, సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్లను అమరావతి నందు ప్రవేశపెడుతున్నామని, బిసి స్టడీ సర్కిల్స్ ను 13 జిల్లాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లను ప్రారంభించామని, మొత్తం 26 జిల్లాల్లో కూడా మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రతి ప్రధాన జిల్లా కార్యాలయంలో బీసీ భవన నిర్మాణాలను చేపట్టబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం ప్రవేశపెట్టేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతపురం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నిర్మించిన బ్రిడ్జికి మహర్షి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుత ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు అనంతపురం జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను విజయవంతం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధించడం తమ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రామాయణాన్ని రచించి, సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన గొప్ప మహానీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించే విధంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన సమాజానికే మార్గదర్శి అని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి వర్యులు మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అనంతపురం నగరంలో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకునేందుకు అవకాశం ఇచ్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే వెనకబడిన తరగతులు సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా నందు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం, బిసి వెల్ఫేర్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడం మంచి పరిణామన్నారు. రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని అధికార పూర్వకంగా రాష్ట్రస్థాయిలో జరపాలని నిర్ణయించడం జరిగిందని, ఈ క్రమంలో ప్రతి జిల్లా ప్రధాన కేంద్రాలలో ఈ రోజున వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని, రాష్ట్రీయ కార్యక్రమాన్ని అనంతపురము నందు నిర్వహించాలని మంత్రి నిర్ణయించారన్నారు. భారతీయ సంస్కృతికి జీవన విధానానికి మూలమైనటువంటి రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంలో నారా లోకేష్ గారికి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్ర వ్యాప్తంగా ఈ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ, అధికారికంగా నిర్వహిస్తున్న ఈ పండుగలో మొదటిసారిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, గతంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారని, పల్లె పల్లెల్లో చైతన్యం వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహాలను కూడా గ్రామాల్లో ప్రతిష్టించి ఆయన ఆదర్శాలను పాటించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖుల అందరిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులు

విశాలాంధ్ర-ఉరవకొండ: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉరవకొండ నియోజకవర్గం లో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు నష్టపోయారు. అధిక వర్షాలు కారణంగా కంది పంట పూత రాలిపోయిందని మిరుప, జొన్న, వరి పంటలు కూడా దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. నియోజకవర్గంలోని విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో పంట పొలాల్లో నీరు చేరి పంటలు దెబ్బతిన్నాయి. అధిక వర్షాలకు పొలాల్లో కలప మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని దీనివల్ల పంటలు దిగుబడి కోల్పోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశామని అధిక వర్షాలు వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని పేర్కొన్నారు. అధిక వర్షాలకు నీటి మునిగిన పంట పొలాలను అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

టపాసుల విక్రయానికి స్థల పరిశీలన చేసిన అధికారులు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలంలో దీపావళి సందర్భంగా టపాసుల విక్రయం కోసం యాడికి మండల కేంద్రంలో స్థల పరిశీలనను తహసిల్దార్ ప్రతాపరెడ్డి,సిఐ ఈరన్న తదితర అధికారులు జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో టపాసుల దుకాణాలను నిర్వహించడానికి స్థలాన్ని గురువారం పరిశీలించారు. టపాసుల విక్రయదారులకు టపాసులు విక్రయించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు చేశారు.వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు,వీఆర్వో రమేష్, ఫైర్ అధికారులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కుందుర్పి ఎస్సైగా నగేష్

విశాలాంధ్ర-కుందుర్పి: కుందుర్పి మండల ఎస్సైగా నగేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని మండలంలో ఏఏ గ్రామాలు సమస్యలు ఉన్నాయి.. వాటి పరిష్కార మార్గాలు అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువ ఉన్నాయి కర్ణాటక మద్యం, మట్కా తదితర వాటిపై ఆరా తీశారు. ఇకనుంచి ఆ సాంఘిక కార్యకలాపాలకు మండలంలో తావివ్వ కూడదని ఆ దిశగా అధికారులు పనిచేయాలని వరుసనించారు. అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పని వారు హెచ్చరించారు.

గ్రామాల అభివృద్ధి ముఖ్య లక్ష్యం

విశాలాంధ్ర-శెట్టూరు: గ్రామాలు అభివృద్ధి చెందడమే పల్లె పండుగ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రఘు రామారావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిప్పనపల్లి అయ్యగార్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ప్రజలకు తెలియజేశారు నీటిని ఉన్నచోట వేస్ట్ ఆయిల్ బ్లీజింగ్ పౌడర్ చల్లారు.

ఉపాధ్యాయ శిక్షణ తరగతులు కాంప్లెక్స్ స్థాయిలోనే చేపట్టాలి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1, 2 తరగతులు బోధించు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోదించు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు పెంపొందించే ఆలోచనతో జ్ఞాన ప్రకాశ్ 60 రోజుల సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా మొదటి విడత ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను అక్టోబర్ 21 నుండి 26 వరకు అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యాయులకు విద్యా భారతి డి.ఎడ్ కాలేజ్, బుక్కరాయ సముద్రం లో నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నది. బోధనేతర కార్యక్రమాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్న పరిస్థితిలో ఈ శిక్షణా కార్యక్రమం వలన మరిన్ని రోజులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి శిక్షణా కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో చేపట్టాలని కోరారు.

రోడ్లకు మహర్దశ... పల్లెకు పండగ -ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లకు మహర్దశ ప్రారంభమైందని, దీంతో పల్లెలకు పండగొచ్చిందని, మీ గ్రామాల్లో ఏ పని చేయాలన్నది మీరే నిర్ణయించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గురువారం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికి భారీ ఊరేగింపు చేశారు. గొందిరెడ్డిపల్లి పంచాయతీలో 14.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. అలాగే రూ. లక్ష సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను కూడా ప్రారంభించారు. అనంతరం పుల్లలరేవు గ్రామంలో రూ. 20.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు, 6.90లక్షలతో మూడు గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముందుగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి రోజున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించిందన్నారు. కానీ గత ఐదేళ్లలో గ్రామాలు సమస్యల వలయంలోకి వెళ్లాయన్నారు. మళ్లీ టీడీపీ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు.

సజ్జలను వేధించడానికే లుక్ అవుట్ నోటీసులు-మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సలహాదారుడిగా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రభుత్వం వేదించడానికి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సజ్జలకు ఎలాంటి సంబంధం లేకపోయినా టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో విచారణకు హాజరుకావాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడం హేమమైన చర్యగా విశ్వేశ్వరరెడ్డి అభివర్ణించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వైసీపీ ఆవిర్భావంనుండి సజ్జల పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారని సజ్జల ఎంతో గౌరవప్రదమైన వ్యక్తిని గతంలో ఆయన జర్నలిస్టుగా,జర్నలిస్టు సంఘాల నాయకుడిగా పత్రికా ఎడిటర్‌గా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులుగా కూడా పని చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహిగా ఉంటూ వైసీపీ పార్టీలో కీలక వ్యక్తిగా పనిచేస్తున్నారని అందుకే సజ్జలను మానసికంగా వేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు దాడులు చేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో పోలీసులు కూడా నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. ప్రతిపక్ష నాయకులు పట్ల పోలీసులు అమర్యాదుగా ప్రవర్తించడం తగదన్నారు. పోలీసు అధికారులు దీర్ఘకాలంగా పనిచేయాల్సి ఉంటుందని ఈ విషయాన్ని వాళ్ళు గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయడం మానుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

PV KRISHNA KISHORE DEGREE & PG COLLEGE
(Affiliated to S.K. University)
Opp: RTC Bus Stand, Anantapuramu.
Web: www.pvkkdpgc.in
(A Non-Minority Institution)
PGCET-2024 SPOT ADMISSIONS(2024-2025)
PGCET Spot admissions for leftover vacancies along with EWS in PG Courses will be held on 20 and 21 October 2024 in the college office. Interested students may attend with all original certificates along with necessary fee. The admissions will be made as per the APSCHE guidelines.
PG COURSES : Botany, Bio Chemistry, Computer Science,Mathematics, Physics, Organic Chemistry, Zoology, M.Com., (General & Professional), Economics, English, Telugu, Social Work.
Eligibility:
1) The candidates who have not taken admission at any college.
2) PGCET-2024 qualified or candidates who secured 50% or above (OC) and 45% or above (BC/SC/ST) in 3 year Degree and its equivalent examinations.
Contact: 8328406198, 08554-232268
88866 30037
Sd/-Principal

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 18, అక్టోబరు 2024

అర్బన్ షెల్టర్ హోమ్‌ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక 17వ వార్డు నందు అర్బన్ షెల్టర్ హోంను గురువారం రాష్ట్ర బీసీ చేనేత శాఖా మంత్రి సవిత ప్రారంభించారు. అర్బన్ షెల్టర్ హోంలో 15 పరుపులు వేసి ఎవరైనా రాత్రి పూట బస్సులు లేకున్నా ఇక్కడ వచ్చి ఉచితంగా షెల్టర్ తీసుకొని వెళ్లవచ్చునని.. ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన పనిలేదన్నారు. షెల్టర్‌హోంను సమత స్వచ్ఛందసంస్థ ద్వారా అర్బన్ మెప్మా ద్వారా నిర్వహించబడుతుందని ఐదుగురు కేర్ టేకర్లు కూడా ఉంటారని, మహిళలు రాత్రిపూట బస్సులు లేకున్నా ఇక్కడ ఉండి తెల్లవారుతా వారి స్వగ్రామానికి వెళ్ళవచ్చని, రుసుము లేకుండా స్వచ్ఛందంగా నిర్వహించబడుతోందని లాడ్జిలకు వెళ్లడానికి ఇబ్బంది పడటం, ఆర్థికంగా ఇబ్బందిగా ఉండడంతో ఈ సదుపాయాన్ని కల్పించామని సమతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన పేదప్రజల కోసం బజార్లలో రాత్రి పూట ఇబ్బందులు పడకుండా వారు వసతి కల్పించడం మంచి పరిణామమని,పోలీసులు వారిని స్టేషన్లకు తీసుకువెళ్లడంవిచారించడం వంటివి లేకుండా ఉండేందుకే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు భద్రత ఉంటుందని ఇటువంటి సదుపాయాలు కల్పించడం శుభపరిణామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ రాఘవన్, ఎస్సై వెంకటేశ్వర్లు,సమతా సిబ్బంది పాల్గొన్నారు.

లెక్క తేలుస్తారో..లెక్కవేసి జేబులో పెట్టుకుంటారో...!

ప్రశ్నించే ఉద్యోగికి ఉన్నతాధికారుల వేధింపులు..
పొలంబడి నగదుపై ఏది విచారణ..
నాలుగేళ్లగా ఒక్కసారి కూడా అందని నగదు..
సొంత ఖర్చులతోనే ఆర్ఎస్కేల ఇబ్బందులు..
రాష్ట్రమంతా డబ్బులు ఇస్తేపురంలో ఏమైంది..

విశాలాంధ్ర-లేపాక్షి: రాష్ట్రమంతటా నాలుగేళ్లుగా వ్యవసాయ పొలంలో నిర్వహించే పొలంబడి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రతిఆర్ఎస్‌కేకు ఖర్చుల నిమిత్తం డబ్బులు పంపితే రాష్ట్రమంతా అందినప్పటికీ హిందూపురం డివిజన్లో అందక పోవడంపై వ్యవసాయ సిబ్బంది ఆందోళన చెందిన కనీసం విచారణ చెయ్యకపోవడంలో నిర్లక్ష్యమేంటని లెక్కలు తేలు స్తారో లేక లెక్కేసి జేబులో పెట్టుకుంటారో అనే విధంగా పై అధికారుల తీరు చర్చిని అంశంగా మారింది. హిందూపురం డివిజన్లో గత ప్రభుత్వం రైతన్నలకు పూర్తిస్థాయిలో వ్యవసాయ శాఖ సేవలు అందించే విధంగా సచివాలయాలను ఏర్పాటు చేసి అందులో అగ్రికల్చర్ సిరి కల్చర్ తో పాటు అప్పటికే ఆ శాఖలో కొనసాగుతున్న ఎంపీఈఓ లతో కూడా పంచాయతీకి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి రైతన్నలకు సేవ లు అందజేశారు. ప్రతి ఏడాది నిర్వహించే పొలంబడి రైతన్నలకు అవగాహన పంటల నిర్వహణ వ్యాధులపై తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఎప్పటి నుండో పొలంబడి కార్యక్రమానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం ఒక్క ఆర్ఎస్ కేకు 16 వేల నుండి 18 వేలు ప్రతి ఏడాది అందిస్తూ వస్తుంది. కానీ హిందూపురం డివిజన్లో ఒక్కసారి కూడా అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అందకపోవడంపై తీవ్ర చర్చ సాగుతుంది. డివిజన్ సమావేశంలో ఎవరైనా ఈ పొలం ఖర్చులపై ప్రశ్నిస్తే ఆఉద్యోగిని శాఖ పరంగా వేధించడం జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతున్నట్లు సమాచారం. చేసేదేమీ లేక సొంత ఖర్చులతోనే విధులు నిర్వహిస్తున్నారు. పేరుకు రైతు కేంద్రాలు కానీ చెత్త ఉర్చు దానికి సొంత ఖర్చు రికార్డులు స్టేషనరీ తదితర సమస్యలతో సిబ్బందికి ఇబ్బందులు తప్పలేదు. మండల స్థాయిలో ఉన్న ఏవోలు ఉన్నత స్థానంలో ఉన్న ఏడీలు కూడా ఈ విషయంపై నోరు విపకపోవడంపై మరో చర్చకు తావిస్తుంది. ఈ నిధులు ఏ స్థాయిలో మాయమయ్యాయి లేక ఇంటి దొంగల పనేనా.. ప్రభుత్వం నుంచినే నిధులు అందలేదన్నది సంబంధిత అధికారులు విచారణ చేస్తే లెక్కలు తేలుతాయి నిజాలు బయటకు వస్తాయని సంబంధిత శాఖలోని అధికారులు చర్చించుకోవడం గమనార్హం.ఈ విషయంపై హిందూపురం ఏడిఏ తో ఫోన్లో మాట్లాడడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటు లోకి రాలేదు..

జిల్లాస్థాయి అధికారి ఏ మంటున్నారంటే..

జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు వివరణ కోరగా పొలంబడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహణ ఖర్చులకు ప్రభుత్వం నేరుగా ఏడీఏలు ఖాతాలలో నిధులు జమ చేస్తారని తెలిపారు వారి నుండి విలేజ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ సిబ్బందికి ఖర్చులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. లేదా నేరుగా ఏడీఏలు ఏవోలు ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు.

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర-నల్లమాడ: గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలో పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా పర్యటించి పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి కోసం రూ 1.31 కోట్లతో భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే చంద్రబాబు ధ్యేయమన్నారు. ఈఐదేళ్ళలో పంచాయతీ రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పల్లె పండుగ వారవోత్సవాల్లో భాగంగా రూ 4,500 కోట్లతో 30 వేలం పనులు చేపడుతోందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ 20 కోట్ల కు పై గా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తోందన్నారు. సర్పంచు భారతి భాయి, మండల కన్వీనర్ శివశంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, సలాంఖాన్, అబ్బాస్, రామచంద్ర, నరశింహులు, పాపారాయుడు, అరవింద్, చాంద్‌భాష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువు కాదండోయ్..ఇది రహదారే..!

విశాలాంధ్ర-రొళ్ల: రొళ్ల-అగళి ప్రధాన రహదారిలో వన్నార్లపల్లి మలుపు వద్ద ఉన్న రహదారిలో నీరు చెరువుని తలపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు వాహనదారులు నిల్వ ఉన్న నీటి రోడ్డులో వెళ్లాలంటే భయపడుతున్నారు. రోడ్డు మలుపు ఉందని తెలియని కొంత మంది వాహనదారులు వేగంగా వస్తూ రోడ్డు ప్రమాదం బారిన పడడానికి ఎక్కువగా అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.వర్ష బావ పరిస్థితుల్లో నీరు ఎక్కువ నిల్వ ఉండడం వల్ల మురికిగా మారి దోమలు అధికమై ప్రజలు వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్డు భవనముల శాఖ అధికారులు స్పందించి మలుపు వద్ద నిలువ ఉన్న నీటిని తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్... స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ఫలారం గ్రామం వద్ద ఉన్న రోడ్ కల్వర్టును బుధవారం విశాలాంధ్ర దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గురువారం ఆర్.అండ్.బిడిఈ.జగదీష్‌గుప్తా,ఏ.ఈ.నరసింహమూర్తి,కాంట్రాక్టర్ గుండుమల జయప్పలు కలసి పరిశీలించారు అలాగే మండలంలోని అలాగే కొంకల్లు క్రాస్ నుండి ఇటికేపల్లి వరకు రహదారిని మరియు జమ్మలబండ నుండి రోళ్ళ ప్రధాన రహదారిలో వెళ్లే సిసిగిరి గ్రామ సమీపాన వంక కాలువను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: భారీ వర్షాల కారణంగా పొరుగు రాష్ట్రం కర్ణాటక ప్రాంతంలోని పరగోడు డ్యాం దాదాపు 80 శాతం నిండిందని సమాచారం. ఏక్షణమైనా చిత్రావతి నది ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది. ఎవరూ కూడా చిత్రావతి నది దగ్గరకు వెళ్ళడం, ఇసుక కోసం ఎద్దుల బండిలో వెళ్ళడం, ట్రాక్టర్లలో వెళ్లడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. చిత్రావతి నది ఒడ్డున నివశించే వారు సాధ్యమైనంత దూరంగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలని తమ పిల్లలతో జాగ్రత్తగా ఉండాలి. మండల ప్రజల క్షేమమే మాకు ముఖ్యమని ఎస్సై మున్నీర్ అహ్మద్ పేర్కొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలో గురువారం ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి హాజరై వాల్మీకి విగ్రహానికి నివాళులర్పించారు.నందీషప్ప, అశ్వత్తప్ప, సోమశేఖర్, బేకరీ గంగాధర్, జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, ప్రోగ్రాం ఇంచార్జ్ అగ్గి శ్రీనివాసులు, బిజెపి నాయకులు హరినాథ్ రెడ్డి, మరసల పల్లి ఆంజనేయులు, వేణు, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవోరమణ మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్, సీనియర్ అసిస్టెంట్ నేల కోట ప్ప, వీఆర్వో సత్య వ్రత, గ్రామ వాల్మీకి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరిరీ ఉచిత ఇసుక అందజేస్తాం-మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ సొంతానికి ఎంత ఇసుకైనా ఉచితంగా తవ్వుకోవొచ్చు.ఎవరి అనుమతీ అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారని మంత్రి తెలుపుతూ ఎవ్వరికీ పైసా చెల్లించక్కర్లేదు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చన్నారు. వాగులు, వంకల్లో ఇసుకను తవ్వుకోవొచ్చు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై తీసుకెళ్లే ఇసుకను అధికారులు అడ్డుకోవొద్దు ఎవరిపైనా జరిమానాలు విధించడం, ట్రాక్టర్లు సీజ్ చేయడం వంటి పనులు చేయొద్దని తెలిపారు. వాగు చుట్టూ పక్క ప్రాంతాల వారు ఇసుకను ఉచితంగా తవ్వుకోవొచ్చని, ఇసుకను బ్లాక్ మార్కెట్ అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం మని ఆన్ లైన్ బుకింగ్ విధానం కొనసాగుతుంది. రీచ్‌ల వద్ద నేరుగా ఇసుక కొనుగోలు చేసుకొవొచ్చని మంత్రి తెలిపారు.

జిల్లా సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి జానకీ రామయ్య

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయి జిల్లాసాధన కోసం ఎనలేని కృషిచేసిన వ్యక్తి జానకి రామయ్య అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కొనియాడారు. గురువారం సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్ జే రత్నాకర్ తండ్రి కీ.శే. జానకీ రామయ్య 21 వర్థంతి వేడుకలకు మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. నగర పంచాయతీలోని గణేష్ సర్కిల్ సమీపంలో ఉన్న జానకీ రామయ్య ఘాట్ కు విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్‌జే రత్నాకర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు.అక్కడికి విచ్చేసిన మాజీ మంత్రి జానకీ రామయ్య ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. సత్యసాయి జిల్లా సాధనకు ఆర్ .జానకీ రామయ్య ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ నగర పంచాయతీ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గోరంట్లలో నూతన మద్యం షాపుల ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన మద్యం పాలసీలో భాగంగా ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలో దక్కించుకున్న మద్యం షాపులను గోరంట్లలో ప్రత్యేక పూజలు నడుమ ప్రారంభించారు. గోరంట్ల మండలంలోని నాలుగు మద్యం షాపులలో భాగంగా ఒక మద్యం షాపు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్‌కు మరియు మరొక షాపు వాల్మీకి నాయకులు మరియు బిజెపి నాయకులు బోయ లక్ష్మీనారాయణకు మరో రెండు షాపులు ఈడిగ రవీంద్రనాథ్ గౌడ్ కు దక్కాయి,అందులో భాగంగా వెంకటేశ్వర వైన్స్ మరియు లక్ష్మీ వైన్స్ రెండు మద్యం షాపులను మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మండల కన్వీనర్ సోమశేఖర్, బోయ లక్ష్మీనారాయణ బాలకృష్ణ చౌదరి, ఉత్తమరెడ్డి, బొట్టు శ్రీనివాసులు, నరేష్, శ్రీనివాసులు, చంద్ర, పచ్చ అశోక్, ఈశ్వర్‌రెడ్డి, నిమ్మలశ్రీధర్, వెంకటేష్, ప్రకాష్, అనుమోలు హరి, కిషోర్ రాయల్, సుబ్బారెడ్డి,వేణుగోపాల్‌రాయల్, జయరామ్‌లు పాల్గొన్నారు.

18 నుండి గ్రామాల్లో గ్రామసభలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలలో నేడు 18వ తేదీ నుండి తేదీల వారీగా కేటాయించిన రెవెన్యూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మారుతి కోరారు. ఈనెల 18న కాటేపల్లి , 21న రాగిమేకలపల్లి, 22న ఓబులాపురం-పాలసముద్రం సచివాలయం, 24న దేవుల చెరువు, 25న మరేడ్డిపల్లి, 26న జక్కసముద్రం, 28న జవకులదిన్నె, 29న కమ్మవారిపల్లి, 30న పాలసముద్రం, నవంబరు 1న బుగానిపల్లి, 2న బయన కుంటపల్లి-వానవోలు గ్రామ సచివాలయం, 3న బోయలపల్లి -గడ్డం తండా, రాగిమాను కట్టల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంటి అద్దాలు పంపిణీ చేసిన జడ్పీటీసీ ఉమేష్

విశాలాంధ్ర-ఆగళి : కంటి శస్త్రచికిత్సలు చేయించుకొన్న వృద్దులకు జడ్పీటీసీ ఉమేష్ గురువారం కంటి అద్దాలను పంపిణీ చేశారు.గత మాసం లో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో వైద్యా పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి బెంగుళూరు శంకర ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు నిర్వహించి గ్రామాలకు చేర్పించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి, అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి జడ్పీటీసీ ఉమేష్ కంటి అద్దాలను పంపిణీ చేశారు.

చేనేత సమస్యల పరిష్కారానికి తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత సమస్యల పరిష్కారానికి ఈనెల 19న పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈఆత్మీయ సమావేశానికి చేనేత జౌళీ శాఖ రాష్ట్ర మంత్రి సవిత, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ రానున్నారని పట్టు చీరల తయారీ, వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి,జాతీయచేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, గౌరవాధ్యక్షులు కలవల రాంకుమార్ తెలిపారు.ఎస్బిఐ కాలనీలోని జయశ్రీ స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2047 లో అభివృద్ధి పథంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూసుకు వెళుతున్నారని, వ్యవసాయం తర్వాతి స్థానం చేనేత పరిశ్రమదే. ఈ చేనేత పరిశ్రమను అన్ని రకాలుగా ఆదుకునేందుకు భద్రత కల్పించేందుకు సీఎం కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. సీఎం కార్యాలయం ద్వారా చేనేత మంత్రికి అందిన ఆదేశాల మేరకే ఈనెల 19న ఆత్మీయ సమావేశం మారుతి రాఘవేంద్ర కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికులు చేనేత పరిశ్రమ జీవన విధానమును మెరుగుపరుచుటకు నేరుగా చేనేత కార్మికులతో, చేనేత వ్యాపారస్తులతో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. చేనేత మంత్రితో మన సమస్యలు తెలుసుకున్న తర్వాత వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి బాటలో ధర్మవరం నడిచేందుకు కృషి చేస్తారని వారు తెలిపారు. గతంలో ఇలాంటి మంత్రితో ఆత్మీయ సమావేశం ఎప్పుడు జరగలేదని,ధర్మవరం ప్రజలు, చేనేత కార్మికులు, వ్యాపారస్తులు తదితర సంస్థలు పెద్దఎత్తున తరలి వచ్చినప్పుడే మన సమస్యలు పూర్తి దశలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం అభివృద్ధికి బాట అవుతుందని, భవిష్యత్తుకు మరింత పునాది ఉండే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో చేనేతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేడు అందరిమీద ఉంది అని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా వ్యాపార పరంగా నేడు ధర్మవరం తీవ్ర సంక్షోభంలో ఉంది అని, వందల సంవత్సరాలుగా ధర్మారంలో చేనేత పరిశ్రమలు నమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపరను నివారించాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. రాజకీయ అండదండలతో పాటు ప్రభుత్వం కూడా మనకు అండలు ఉన్నప్పుడే కార్మికులకు, వీవర్స్ కు, వ్యాపారస్తులకు న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. మన సమస్యలను ఒక వినతి పత్రం ద్వారా చేనేత మంత్రి సవితమ్మకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను చేనేత పరిశ్రమ కూడా ఇవ్వాలని వారు తెలిపారు. అభద్రతాభావంతో నేడు ధర్మవరం పట్టణ వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఎదుగుదల లేక, వేరే వృత్తి చేతకాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. కావున ఈనెల 19వ తేదీన చేపట్టిన ఆత్మీయ సమావేశానికి పట్టణంలోని చేనేత కార్మికులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పోలా ప్రభాకర్, వల్లా నవీన్ కుమార్, గద్దం పార్థసారథి, నీలూరి శ్రీనివాసులు, గిర్రాజు శశిధర్, గుండా పుల్లయ్య, గుద్దటీ రాము తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తి రోడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నూతనంగా శివాలయం నిర్మించేందుకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కోశాధికారి రామలింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం తెల్లవారుజామున శివాలయ నిర్మాణం కొరకు భూమి పూజను వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు నిర్వహించారు. ఈ ఆలయంలో శివాలయం కూడా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ధర్మవరం సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యంతో శివాలయాన్ని నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ శివాలయ నిర్మాణం మొత్తం కావలసిన ఇటికలు జగ్రిపోతుల శ్రీనివాసులు రెడ్డి విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి వారికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్య ప్రకాష్, రాంప్రసాద్, హేమంత్ కుమార్, వెంకటనారాయణ, చంద్ర, శ్రీనివాసులు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ క్షేమం కొరకే పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: సమాజ క్షేమం కొరకే పౌర్ణమి గరుడసేవ శ్రీచెన్న కేశవ స్వామి ఆలయ ఈవో వెంకటేశులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంలో ఆశీనులను చేశారు. తిరుమల తరహాలో నిర్వహించే విధంగా ప్రతినెల దాతల సహకారంతో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సేవకు దాతగా బాబు సర్వేయర్, నాయకుల చిరంజీవి, లక్ష్మీ ప్రతాప్, కొప్పల మారుతి కుమార్‌లు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ దాతలకు అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. అన్నమయ్య సేవా మండలి పొరాల్ల పుల్లయ్య,వారి శిష్య బృందంచే సంకీర్తనలు, కోలాటం భక్తులను ఆకట్టుకుంది. స్వామి వారు పురవీధులలో ఊరేగింపుగా వెళ్లారు.

ఆదాయం పెంపుకు అధికారులు..సిబ్బంది కీలక పాత్రధారులే

విశాలాంధ్ర-ధర్మవరం: మున్సిపల్ రెవెన్యూ ఆదాయం పెంచుటలో అధికారులు సిబ్బంది కీలక పాత్రధారులని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులతో ఆస్తిపన్ను నీటి పన్ను సేకరణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ అంచనా వేసిన ఆస్తులను గుర్తించేందుకు సర్వే నిర్వహించాలని, ఆదాయ లీకేజీని నిరోధించేందుకు పన్నులు విధించాలని, పన్నుల సేకరణలో సామర్థ్యాన్ని తప్పక పెంచాలని తెలిపారు. పన్నుసేకరణ సరళతరం చేయడం, ఆదాయం పెంచడంలో సమర్థవంతమైన పరిపాలనలో దోహదం అవుతుందని తెలిపారు. మొండి బకాయిల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు.

రత్నాకర్‌ను కలిసిన టీడీపీ అధ్యక్షులు

విశాలాంధ్ర-హిందూపురం: పుట్టపర్తి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్‌ను గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప మర్యాద పూర్వకంగా కలిశారు.

వాల్మీకికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హిందూపురం : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం వాల్మీకి మహర్షి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిచారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: క్షయవ్యాధి నివారణ, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై గురువారం స్థానిక బిసి హాస్టల్ ప్రాంతంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ చేపట్టారు. క్షయవ్యాధి నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు గురించి వివరిం చారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ నివారణ జిల్లా ఆర్గనైజరు ఆబీద్ బాష , ఆరోగ్య కార్యకర్త నాగవేణి, ఆశా కార్యకర్తలు బషీరా, అంజలి, రాధ పాల్గొన్నారు.

సనాతన ధర్మ వ్యాప్తి కోసం రాయల వారి కృషి-చరిత్ర కారుడు మైనాస్వామి

విశాలాంధ్ర-గోరంట్ల: సనాతన ధర్మవ్యాప్తి కోసం విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ క్రిష్ణ దేవరాయలు విశేషంగా కృషి చేశారని చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. శ్రీ క్రిష్ణ దేవరాయల వారి 495 వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల మాధవ రాయల గుడిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యమంతటా ఆలయాలు నిర్మించడం-విస్తరించడం ద్వారా సనాతన ధర్మపరిరక్షణ కోసం విజయనగర ప్రభువు ఎంతగానో పాటుపడ్డారని చరిత్రకారుడు కొనియాడారు. సనాతన ధర్మ సంప్రదాయాలు ఆచరించడం ద్వారా ప్రజలు గొప్ప జీవితాలు గడిపారన్నారు. గుడి కేవలం భక్తి మార్గానికి మాత్రమే కాకుండా పరిపాలన కేంద్రంగా, విద్యాలయంగా, వైద్యాలయంగా ఉపయోగపడినట్లు ఆధారాలతో సహా మైనాస్వామి వివరించారు. రాయలవారు అనుసరించిన ధర్మ తత్వం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. శాసనాల గురించి-అందులోని అంశాల గురించి సభికులకు విపులంగా తెలియచేశారు. మాధవరాయల గుడి మహా మండపంలోని రాయలవారి(సామాన్య శకం 1524) శాసనాలను చదివివినిపించారు. శాసనంలో శ్రీ క్రిష్ణ దేవరాయల కుమారుడు 'తిరుమల దేవ రాయలు రాజ్యం చేయుచుండగా' అని వుండడాన్ని తెలుసుకొని ఆహుతులు ఆశ్చర్యానికి లోనయ్యారు.రాయల వారి చిత్ర పటం, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కాగా రాయలవారి ధీరత్వంతో విజయనగర సామ్రాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లి నట్టు చరిత్రకారుడు తెలిపారు. ఉదయగిరి రాయచూరు యుద్ధాలు మినహా శ్రీకృష్ణదేవ రాయల వారు పెద్దగా యుద్ధాలకు ఆస్కారం ఇవ్వ లేదు. ఆయన సైన్యాన్ని రక్షణ పద్ధతులు చూసి తెలుసుకొని శత్రు రాజులు యుద్ధాలు విరమించుకొని రాయలకు సామంతులైన సంఘటనలు మైనాస్వామి తెలిపారు. ఉపాధ్యాయులు జగదీష్, సుధాకర రెడ్డి,ఈశ్వరరెడ్డి, రాయల సేవా సమితి నాయకులు రామప్ప,సూరి,నాగభూషణ ,విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కాయగూరల మార్కెట్ వీధిలో గల వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు బోయ రవిచంద్ర, సాకే మద్దిలేటి, నాగులయ్య, పూజా మొబైల్ సాయి మాట్లాడుతూ.... వాల్మీకుల ఆరాధ్య దైవం వాల్మీకి మహర్షి అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. తొలత విగ్రహానికి పూజలు నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులందరూ కూడా పూలమాలలతో వాల్మీకికి నివాళులర్పించారు. ధర్మం వైపు సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి లక్ష్యమని తెలిపారు. మానవుడి జీవితాన్ని సుఖమయం ఆదర్శవంతం చేసే కుటుంబ రాజకీయ ధర్మాలను ఎన్నింటినో రామాయణంలో పొందపరచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు కృష్ణ, జింకల రాజన్న, చిన్న వీరప్ప, మహేష్ ,రమేష్ లింగప్ప, చీమల రామాంజి, చీమల సూరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు... ప్రధాన శాఖ గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో పాఠకులు, సిబ్బంది మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శివమ్మ, సత్యనారాయణ, రమణ నాయక్ పాఠకులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట.. యాదవ వీధిలో కోటగడ్డ వాల్మీకి మహర్షి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అర్చకులు గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, కలశారాధనను నిర్వహించారు.గణపతి, నవగ్రహ, వాల్మీకి హోమం సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు నిర్వహించారు.సహాయ సహకారాలు అందించిన వారందరికీ కూడా కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శం... మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాయగూరల మార్కెట్ వద్ద గల వాల్మీకి విగ్రహానికి, వాల్మీకి జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధర్మం నుంచి ధర్మం వైపు అసత్యం నుంచి సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి యొక్క ఆశయము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 18, అక్టోబర్ 2024

పల్లె ప్రగతి దేశ అభివృద్ధికి సూచిక

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలో గురువారం జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం కురుబ వాండ్లపల్లి, చంద్రగిరి, గోనిపెంట గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపాధి హామీ సిబ్బంది మండల సిబ్బంది కలిసి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రగిరి గ్రామం నందు 100 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు అలాగే కురుభవాండ్లపల్లి నందు ఫారం పండు నిర్మించడానికి 3 లక్షల రూపాయలతో , అలాగే గోనిపెట్ట గ్రామం నందు 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని పనులను వెంటనే ప్రారంభిస్తారని పనులు వెంటనే పూర్తి చేస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కోసం గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం ఏర్పడదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చూపించిన పల్లెబాట కార్యక్రమం పల్లెలాభివృద్ధి గురించి రాష్ట్ర ప్రభుత్వము ఇంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని పల్లె పండుగ కార్యక్రమంతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,జయరామిరెడ్డి, చంద్రశేఖర్, దేవేంద్ర స్వామి, ఎంపీడీవో నరేష్, ఏపీవ జయమ్మ, ఈవో ఆర్ డి, శ్రీదేవి, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దారికి అడ్డుగా పశువులు.. ప్రయాణాలు సాగేదెలా..!

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో పశువుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. ఈ పశువులతో కనేకల్ గ్రామంలోని ప్రజలు చాలా విసిగిపోసాగారు. శ్రీ చిక్కణేశ్వర దేవాలయం ముందుర ఆర్టీసీ బస్టాండ్ నందు ఇంకా అనేక దారుల యందు రోడ్డు మీద అడ్డంగా ఉంటున్న ఈ పశువులు ఉండటం వలన వాహనాలకు అడ్డంగా కూడా వస్తున్నాయి. మోటర్ బైక్ ద్విచక్ర వాహనదారులకు ఈ పశువుల వలన అదుపుతప్పి బోల్తా పడుతున్నారు. ఇంకా కొంతమంది ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ పశువులు వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజురోజుకి పశువుల సంఖ్య పెరుగుతున్నది. ఉదయం నుండి రాత్రి వరకు దారిలో షాపులు ముందర దారిలోను అడ్డంగా ఉండటం మరియు పడుకోవడం వలన ప్రజలకు ఈ పశువులు నుండి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా అండగా ప్రజలు కిరాణా షాపుల నందు సరుకులు తీసుకుని బయటికి వచ్చిన వారి చేతుల్లోని కిరాణా సరుకులు లాక్కొని తింటున్నాయి. ఒకవేళ స్కూటర్ నందు సరుకులు బ్యాగులు పెట్టిన కొద్దిసేపటికి అవి కూడా బ్యాగుల నుండి పీక్కుని తినడం చేస్తున్నాయి. ప్రజలు చేతులలో నుండి అలాగే పిక్కుని తినేస్తున్నాయి. ఒకవేళ పశువులను చేతులతో అదిలిస్తే వాటి కొమ్ముల తో పొడవడానికి వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఈ పశువుల కారణంగా కనేకల్ లోని ప్రజలు రోజురోజుకు విసిగిపోతున్నారు. ఇకనైనా పంచాయతీ శాఖ అధికారులు స్పందించి పశువులను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయం పంచాయతీ అధికారి ప్రసాద్ ని అడగగా ఇలా తెలిపారు, కనేకల్ గ్రామంలోని పశువులు రోడ్డుపైకి వదలరాదని మైక్ ద్వారా పశువుల యజమానులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు, పశువుల వారు పశువులు పాలు మాత్రమే పిండుకుని ఆ పశువులను రోడ్డుపైకి వదలరాదని వదిలిన వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు, అలాగే వారి పశువులు వారి ఇళ్లే దగ్గరినే ఉంచాలని లేదంటే పశువులను గోశాలకు తరలిస్తామని పశువుల వారికి హెచ్చరికలు కూడా జారీ చేశామని తెలిపారు.

శ్రీసార్థ జ్ఞానేశ్వరి గ్రంథ ప్రతిని ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామిడి: శ్రీ సార్థ జ్ఞానేశ్వరి గ్రంథం 9,12 అధ్యాయాలను తెలుగు అనువాద గ్రంథంగా పుండరీపురం వార్కరి సాంప్రదాయ గురు పరంపర అధిపతి8వ గురువు శ్రీ గోపాల్ తుకారాం వాస్కర్ మహారాజ్ పామిడి పట్టణంలోని డబ్బీదార్ ఫిర్కా పాండురంగస్వామి దేవాలయ నూతన ప్రాంగణంలో గురువారం ఆవిష్కరించారు. సంస్కృతబాషలోని భగవద్గీతను నాడు జ్ఞానేశ్వర మహారాజ్ మరాఠి లోనికి అనువాదిం చారు.నేడు రాష్టంలో తొలి సారిగా తెలుగులో ముద్రించారు.ప్రతి ఇంట నిత్య పారాయణం, పూజలు జరగాలన్న ఉద్దేశ్యం భావసార క్షత్రియ భజన మండలి వారు ఈ గ్రంధాన్ని అచ్చు వెయంచారు.స్వామి జీనుండీ తొలి ప్రతిని డబ్బిదార్ ఫిర్కా అధ్యక్షులు శ్రీనివాస రావు అందుకున్నారు. తొలుత గ్రంథ ప్రతులను గ్రామోత్సవం దిండి భజనలతో చేశారు. ఆవిష్కరణ తరువాత స్వామీజీ భక్తులచే పారాయణం చేయుంచారు.భజన సంఘం మాజీ కార్యదర్శి కె. వేణుగోపాలరావు స్వాగతం పలికి గ్రంథ విశిష్ట తను వివరించారు. ప్రస్తుత సంఘం, భజన సంఘాల ప్రతినిధులకు స్వామి గ్రంధాలను అందించారు.ఈకార్యక్రమంలో ముకుందరావు, రవీంద్రనాథ్, మురళీ, జగదీష్, దత్తు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి అభివృద్ధికి బాటలు వేద్దాం..!

విశాలాంధ్ర-రొళ్ల: పల్లెల ప్రగతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాటలు వేద్దామని రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, టీడీపీ మండల అధ్యక్షులు దాసిరెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులు బి.ఎస్ గురుమూర్తి పేర్కొన్నారు.పల్లె పండుగ వారోత్సవల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని హులికుంట, ఎం.రాయపురం, సోమగట్ట,పంచాయితీలో నిర్వహించన పల్లె పండుగ కార్యక్రమంలొ భాగంగా సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు పల్లెలను పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో కనీస సౌకర్యాలు కురువయ్యాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల ప్రగతికి వారు బాటలు వేసారన్నారు.కూటమి ప్రభుత్వం మంజూరైనా 30లక్షలు నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రములో ఇంచార్జ్ ఎంపిడిఓ ప్రసాద్.ఎపిఓ ఓబుళప్ప,పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,మాజీ ఎంపీపీ కృష్ణప్ప,క్లస్టర్ ఇంచార్జ్ హెూట్టిబెట్ట భరత్.రాజకుమార్,డీలర్ నారాయణప్ప,వెంకటేష్ నాగరాజు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-లేపాక్షి : మండల పరిధిలోని నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముక్తియర్, శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో స్వామివారి గందోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా పెనుగొండ బాబయ్య స్వామి వంశస్థులు అబ్దుల్ రెహమాన్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో గంధాన్ని కలుపుకుని స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు ముక్తియార్ మాట్లాడుతూ, ఇస్లామిక్ క్యాలెండర్ మేరకు ప్రతి సంవత్సరం గ్యార్మి నెలలో 11వ రోజున గందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవానికి వచ్చే భక్తులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు షరీఫ్, వెంకటరమణప్ప, సమీవుల్లా, నరసింహా, సందీప్, ఆదిరామారెడ్డి, కిష్టప్ప, బాబా జాన్, ఆహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలతో పాటు పట్టణ ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని పలు చోట్ల కొత్తగా మంజూరైన సిసి రోడ్ల పనులను మండల టిడిపి సీనియర్ నాయకుడు నాగల్లి రాజు గురువారం ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంజూరైన సిసి రోడ్లను వేగవంతం చేయాలని, కాంట్రాక్టులకు ఇంజనీర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి, వన్నూరు స్వామి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మలేరియా, డెంగ్యూపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని తిరునాంపల్లి గ్రామంలో గురువారం వెక్టార్ కంట్రోల్లో హైజిన్ లో భాగంగా గ్రామంలో ఉంటున్న ప్రజలకు మలేరియా, డెంగ్యూపై తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నీటి తొట్లలో ఉన్నటువంటి లార్వాలను గ్రహించి నీటితోట్లను శుభ్రపరచుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతంలో అబిట్ స్ప్రే చేయడం అలాగే ప్రతి శుక్రవారం నీటితోట్టలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలనని ప్రజలకు సూచించారు.మలేరియా డెంగుకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంచారు. తాడపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం ప్రమీలమ్మ, ఎం ఎల్ హెచ్ పి,సబిహ, 104 డిఇఓ అనిల్ మరియు ఆశా కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-పామిడి: ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో బాగంగా గురువారం ఖాదరపేట గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.తేజోత్స్న, ఆద్వర్యంలో 10లక్షల రూపాయల విలువ గల పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.మండల సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలను ప్రగతి పథంలో నిలువడానికి ప్రభుత్వం తలపెట్టిన బృహత్తరమైనదిగా అబివర్ణించారు.దీనిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీలు వీది స్తంభాలు, బల్బులు శుభ్రత పరిశుభ్రత,తదితర మరమ్మతులు చేపట్టి గ్రామాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసులు,గ్రామ సర్పంచి దామోదరరెడ్డి, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉరవకొండ: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని నిర్మిస్తున్న సిసి రోడ్లను పూర్తిస్థాయి నాణ్యతతో చేపట్టాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి-జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి: నేటి తరానికే కాకుండా భావితరాలకు శ్రీ మహర్షి వాల్మీకిజీవితంమార్గదర్శకమని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం పుట్టపర్తి గణేష్ సర్కిల్ వద్దనున్న సాయి ఆరామం ఫంక్షన్ హాల్ లో జిల్లా తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొని తొలుత ప్రజలందరికీ మహర్షి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి ముందుగా జాయింట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, మున్సిపల్ కౌన్సిలర్ రాజప్ప , విశిష్ట అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు పి. సి. గంగన్న, వాల్మీకి సంఘం నాయకులు సుబ్బారాయుడు, రామాంజనేయులు, ప్రముఖ తెలుగు కవి ఉద్దండం చంద్రశేఖర్, గంగిరెడ్డిపల్లి గంగాద్రి ,సంక్షేమ శాఖ అధికారులు ఉద్యోగ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని తెలిపారు. నేటి తరం తో పాటు భావితరాలు కూడా అలాంటి మహనీయుని జీవితచరిత్రనుతెలుసుకోవడం ద్వారా సన్మార్గంలో తమ జీవితాల్లో వెలుగు దీపాలను నింపుకోవచ్చునని అన్నారు. ఆదికవి వాల్మీకి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని రామాణం కావ్యంఎంతో ఆదర్శ నీయ మైనదని ఆయనచూపిన మార్గంలో పయనించడ మే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారి కంగా రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతోత్సవ వేడుకలను ఉమ్మడిజిల్లాఅనంతపురం ప్రధానకేంద్రంలోనేడు కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. రామాయణం కావ్యం సమాజంలోని ప్రతి ఒక్కరికి పారా యణ గ్రంథమని తెలిపారు.ముఖ్యంగా మానవ బంధాలు పటిష్టం చేసిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని అన్నారు. మహర్షి వాల్మీకి కృషి,పట్టుదలకు నిదర్శనం అ న్నారు. విద్యార్థులు కూడా చిన్ననాటి నుండే వాల్మీకి జీ విత చరిత్రను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యతో పాటు కుటుంబ విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాల్మీకి మహర్షి సుమారు 24 వేల శ్లోకాలు రచించడం చాలా అనితర సాధ్య మైనదన్నారు. సమాజ శ్రేయస్సుకు సమ సమాజ స్థాపనకు మహర్షి వాల్మీకి చేసిన కృషి చరిత్ర ఎప్పటికీ మరువ దని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆర్డిఓ సువర్ణ మాట్లా డుతూ వాల్మీకి మహర్షి ఆలోచన విధానం ఎంతో గొప్ప దని ఆయన సమాజానికి విలువైన గ్రంథాలు అందించా రన్నారు. ఆదికవి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శమన్నా రు. సంస్కృత సాహిత్యంలో

మొదటి కవిగా చరిత్రలో గౌరవింపబడిన మహా కవి వాల్మీకి అని తెలిపారు.

పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవిత వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ కన్వీనర్ సిద్దయ్య మాజీ సర్పంచ్ సత్యనారాయణ, త్రివేంద్ర, శ్రీనివాసులు, ప్రసాద్,వాల్మీకి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆగళి : మండల టిడిపి నాయకులు వాల్మీకి నాయకులు గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోన్నారు. స్థానిక బస్ స్టాండ్ ఆవరణంలో నెల కొల్పిన వాల్మీకి విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామ ఆధ్వర్యంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, జిల్లా వాల్మీకి ఉపాధ్యక్షులు కె.ఎస్.రమేష్, అంతరాష్ట్ర కో-ఆర్డినేటర్ మంజునాథ్, పోస్టరాజు, మాజీ ఎంపీపీ నరసింహప్ప, బొమ్మర్సనపల్లి లింగరాజు, వాల్మీకి కులస్థులు శివ, రమేష్, రాజు, గిరీష్, లింగప్ప, ఓబన్న, మాజీ సర్పంచ్ శివలింగప్ప, గంటా నాగరాజు, ఎన్జెర్రీ, దినేష్, కాట రాజు, కృష్ణ, నవీన్, కరియన్న, జగదీష్, కాంతరాజు శ్రీనివాస్, రాము, మంజు, ఉమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వాల్మీకి కులస్థులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలోనూ వాల్మీకి జయంతి వేడుకలు... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లోను తహసీల్దార్ కార్యాలయం కోడిపల్లి గ్రామ సచివాలయాల్లోను వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. జడ్పీటీసీ ఉమేష్, ఎంపిడిఓ యాదవేంద్ర, తహసీల్దార్ సుబ్బారావు, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, ఎ పి ఓ శివన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిజిత్, ఆర్ ఐ గుర్రన్న, వీఆర్వో లు దొడ్డెగౌడ్, మంజుళా, టెక్నికల్ అసిస్టెంట్ లు దేవగిరి, ఈరన్న, వెంకటప్ప ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

లేపాక్షి: కేంద్రంలో వాల్మీకి జయంతి కార్యక్రమం

ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయాలతో పాటు కంచి సముద్రంలో కూటమి నాయకులు వాల్మీకి జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు హనుమంతప్ప మూర్తి రాము అనిల్ సూరి బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి మరియు బజరంగ్దళ్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ టిడిపి నాయకులు మూర్తి అనిల్ కుమార్ యువ మోర్చా అధ్యక్షులు రాజు విజయ్ కుమార్ జై చంద్ర డాన్ సూరి రాజు ఉన్నారు. శ్రీ ఆదికవి వాల్మీకి మహర్షికి పూలమాలతో సత్కరించి పండుగలాగా జరుపుకున్నారు.

మడకశిర: ప్రస్తుత యువత వాల్మీకి మహర్షిని

ఆదర్శంగా తీసుకోవాలని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప తెలిపారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ జయరాజ్,వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి,కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర,అన్సర్ ఖాన్,వైకాపా నాయకులు సత్యనారాయణ, నాగరాజుగౌడ్, సతీష్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: సర్వలోక ప్రజలందరికీ ఆదర్శ పురుషుడు



శ్రీరాముడు ఉన్నతవిలువలు ఆదర్శాలు మరియు జీవిత విశేషాలు సంకలనము రామాయణం అంతటి గొప్ప కావ్యాన్ని రచించిన అధికవి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల వేడుకలు గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్లో గల వాల్మీకి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా మంత్రి భర్త వెంకటేశ్వర్ రావు, సీఐ బోయ శేఖర్లు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి

ఎంపీడీవో రఘు రామారావు ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం, మానవత విలువలను ఉన్నతమైన ఆదర్శలను బోధించే మధుర కావ్యం వాల్మీకి మహర్షి అన్నారు. ఈ కార్యక్రమంలో టైపిస్టు మెర్సిక ,సర్పంచ్ కుమార్, నగేష్ యాదవ్, ఈసీ వెంకటరమణ ,టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని అంకాలమ్మ

వీధిలో శ్రీ వాల్మీకి జయంతి నీ పురస్కరించుకొని గురువారం వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు, వాల్మీకి జయంతి ఉత్సవానికి టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, ముఖ్యఅతిథి లుగా హాజరై. శ్రీ వాల్మీకి విగ్రహానికి పూలమాలు వేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు త్రినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, నాగ ముని రెడ్డి , వాల్మీకి సోదరులు, పాండు, రవి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రజలు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అతి త్వరలో వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ చైర్మన్లు వై పి రమేష్, బిక్కీ రామలక్ష్మి గోవిందప్ప, వీరితో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలోని యల్లనూరు రోడ్డు సర్కిల్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వాల్మీకి సంఘం నాయకుడు సూర్యముని ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి జేసీ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పూలమాలవేసి నివాళులర్పించారు.

వజ్రకరూరు: వాల్మీకి జయంతిని పురస్కరించుకొని

గురువారం ఎమ్మెల్సీ, వై.శివరామిరెడ్డి కొనకొండ్లలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

శింగనమల: వాల్మీకి మహర్షి జయంతోత్సవాల్లో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీపుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బొమ్మనహాల్: బొమ్మనహాల్ తహసిల్దార్ కార్యాలయంలో



గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ మునివేలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వీఆర్వోలు, నరసింహమూర్తి, సుజాత, యుగంధర్, రామన్న, శృతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం: వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. తండ్రీ కొడుకుల బంధం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల అనురాగాలను వాల్మీకి మహర్షి రామాయణంలో వర్ణించిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

విద్యుత్తు కార్యాలయంలో... మహర్షి వాల్మీకి

రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని విద్యుత్తు కార్యాలయం దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత మరియు జౌళి శాఖ మంత్రిఎస్. సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో ఘనంగా వాల్మీకి జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన కార్యాలయం నందు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజ్, గంగాధర్, శ్రీనివాసులు, కిశోర్, సురేష్, కమలాకర్ రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని అంకాలమ్మ గుడి

వద్ద వాల్మీకి జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు చింత చౌడయ్య ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.

డి.హీరేహాళ్: మండలం మండలలంలో అన్ని

గ్రామాలలో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. హిరేహాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరేగింపు చేశారు. మేళ తాళాలతో ఘనంగా నిర్వహించారు.

రాప్తాడు: మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని తహశీల్దార్ పి. విజయకుమారి తెలిపారు. వాల్మీకి జయంతి ఉత్సవాల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం నగరంలోని పాతవూరులో పవర్ ఆఫీస్ వద్దనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి హరి, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, ఇతరనాయకులు పాల్గొన్నారు.